సూర్య
ఎన్టీఆర్ - కృష్ణా
బుధవారం 24 ఏప్రిల్ 2024 పేజీలు 8

# చంద్రబాబుతోనే మహిళాభ్యుదయం సాధ్యం

**ఉమ్మడి కూటమి అభ్యర్థి తంగిరాల సౌమ్య**

నందిగామ, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్: చంద్రబాబు మహిళా పక్షపాతి అని, చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రంలో మహిళాభ్యుదయం సాధ్యమని టీడీపీ కూటమి ఉమ్మడి



అభ్యర్థి తంగిరాల సౌమ్య అన్నారు. మంగళవారం నందగామ పట్టణం రెండవ వార్డు (మయూరి థియేటర్ ఏరియా)లో ఎన్నికల కార్యక్రమంలో భాగంగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టో, సూపర్‌సిక్స్ పథకాలు ప్రచారం చేశారు. వైసీపీ ప్రభుత్వం మొండితోక వసూల్ బ్రదర్స్ నందిగామలో ఐదేళ్లుగా చేస్తున్న అరాచకపాలనను వివరించారు. మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించాలని మొదటి నుంచి చంద్రబాబు అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. ఈ ఎన్నికల్లో చంద్రబాబు సీఎం అయితే సూపర్‌సిక్స్ తరువాయి 2లో..

### 27వరోజు ఎమ్మెల్యే

# కొడాలి నాని ఎన్నికల ప్రచారం

**-గుడ్లవల్లేరు మండలం చంద్రాల, సింగలూరు, విన్నకోట గ్రామాల్లో గడపగడపకూ ఎన్నికల ప్రచారం**

**-అడుగడుగునా మంగళ హారతులు, వీధి వీధిన పూల మాలలతో ఎమ్మెల్యే నానికి ఘన స్వాగతం**

గుడివాడ, మేజర్ న్యూస్: ఎమ్మెల్యే కొడాలి నాని ఎన్నికల ప్రచారం 27వ రోజు గుడ్లవల్లేరు మండలంలోని చంద్రాల, సింగలూరు, విన్నకోట గ్రామాల్లో మంగళవారం కొనసాగింది. చంద్రాల గ్రామ సెంటర్లో ఎమ్మెల్యే కొడాలి




నానికి వైఎస్ఆర్సీపీ శ్రేణులు, ప్రజానీకం గజ మాలతో ఘన స్వాగతం పలికారు. సెంటర్లోని శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం పార్టీ శ్రేణులు, స్థానికులతో కలిసి ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల మంచి కోసం సీఎం జగన్ చేసిన కార్యక్రమాలను వివరిస్తూ రాబోయే ఐదేళ్లలో సీఎం జగన్ ప్రభుత్వం చేసే కార్యక్రమాలను ప్రజానీకానికి తెలియజేస్తూ ఎమ్మెల్యే నాని గడపగడపకు ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజలకు అభివాదాలు చేస్తూ ప్రచారాన్ని నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కొడాలి నానికు, తరువాయి 2లో..

### గుడివాడ అభివృద్ధి చెందాలంటే

# వెనిగండ్ల రామును అసెంబ్లీకి పంపించాలి

- చిన్న సైకో ను ఇంటికి పంపించాలి
- టి.డి.పి ఎం.పి.అభ్యర్థి కేశినేని శివ నాథ్ (చిన్ని)
- భారీగా వెనిగండ్ల రాము నామినేషన్ ర్యాలీ
- మిత్రుడు నామినేషన్ ర్యాలీ లో పాల్గొన్న కేశినేని శివనాథ్
- వేలాది గా తరలివచ్చిన కార్యకర్తలు




విజయవాడ: అన్న నందమూరి తారక రామారావు స్ఫూర్తితో గుడివాడలో దుర్మార్గాన్ని ఎదిరించి ప్రజలకు అండగా నిలబడుతున్న వెనిగండ్ల రాముకి అన్నివర్గాల నుంచి సంపూర్ణ మద్దతు వుంది. గుడివాడలో కోడాలి నానికి డిపాజిట్లు కూడా రావని, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వెనిగండ్ల రాము భారీ మెజార్టీతో గెలవబోతున్నాడని వెనిగండ్ల రాము మిత్రుడు, బిజెపి, జనసేన బలపరిచిన టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. మంగళవారం గుడివాడలో జరిగిన వెనిగండ్ల రాము నామినేషన్ కార్యక్రమంలో కేశినేని శివనాథ్ ముఖ్యఅతిథిగా తన తనయుడు కేశినేని వెంకట్ తో కలిసి పాల్గొన్నారు. ముందుగా మిత్రుడు వెనిగండ్ల రామును ఆయన నివాసంలో కలిసి కేశినేని శివనాథ్ అభినందనలు తెలియజేశారు. అనంతరం వెనిగండ్ల ఇంటి నుంచి తెలుగుదేశం పార్టీ ఆఫీస్ వరకు జరిగిన పాదయాత్రలో రాముతో కలిసి పాల్గొన్నారు. ఆ తర్వాత పార్టీ ఆఫీస్ నుంచి ఎన్నికల ప్రచారం రథం ఎక్కి వేలాది మంది కార్యకర్తలతో ర్యాలీ గా నామినేషన్ దాఖలు చేయటానికి బయలుదేరారు. ఈ ర్యాలీలో ఎన్నికల ప్రచార రథం పై వెనిగండ్ల రాము తో కలిసి కొంత దూరం కేశినేని శివనాథ్ పాల్గొన్నారు. కేశినేని శివనాథ్ ప్రజలకు అభివాదం చేస్తూ కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు..

ఈ సందర్భంగా శివనాథ్ మాట్లాడుతూ గుడివాడ ప్రజలు ఈ చోట సైకో పాలనతో విసిగెత్తిపోయారని.మంత్రి గా వుండి నియోజకవర్గ అభివృద్ధికి ఒకరాయి కూడా వేయని కొడాలి నానికి డిపాజిట్లు కూడా రాకుండా ఓడించేందుకు ప్రజలు సిద్దంగా వున్నారన్నారు. కొడాలి నాని వాడే భాష, ప్రవర్తన, వ్యవహారశైలి చూసి జనాలు విసిగెత్తిపోయారు. రాము నిత్యం ప్రజలకు అందుబాటులో వుండటం, వారితో మాట్లాడే తీరు, వ్యహారించే విధానం ప్రజలకు బాగా నచ్చుతుందన్నారు. అంతే కాకుండా అన్న నందమూరి తారకరామారావు గుడివాడలో పోటీ చేసినప్పుడు ఖాకీ దస్తులు వేసి ప్రచారం చేశారు. ఆయన్ను గుర్తు చేసుకుంటూ తరువాయి 2లో..

### దుల్హన్ పథకం జగన్ ఎందుకు రద్దు చేశాడో

# సమాధానం చెప్పాలి

**-కేశినేని శ్రీదేవి**

**-56వ డివిజన్ లో ఇంటింటికి ఎన్నికల ప్రచారం**

**-ప్రజాగొంతుకై వైసిపి ప్రభుత్వాన్నిప్రశ్నిస్తున్న శ్రీదేవి**

విజయవాడ: జగన్ రాష్ట్రాన్ని దోచుకుతినటమే కాకుండా...చంద్రబాబు అమలు పరిచిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు నిలిపివేసి



మైనార్టీ, బిసిలకు ఎందుకు అన్యాయం చేశాడో సమాధానం చెప్పాలని కేశినేని శ్రీదేవి ప్రశ్నించారు. బిజెపి, జనసేన బలపరిచిన టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్, టిడిపి, జనసేన బలపరిచిన బిజెపి పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరి విజయాన్ని కాంక్షిస్తూ కేశినేని శ్రీదేవి మంగళవారం ఉదయం 56 డివిజన్ పాతరాజేశ్వరి పేటలో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పాత రాజేశ్వరి పేట బ్రిడ్జి కింద నుంచి మొదలైన ఈ ఎన్నికల ప్రచారం పాత మసీద్, కరిముల్లా టీ స్టాల్ ప్రాంతం, ఉర్దూ స్కూల్ ప్రాంతాల్లో సాగింది.కులమతాలకు అతీతంగా ప్రజల నుంచి కేశినేని శ్రీదేవి ప్రచారానికి విశేష స్పందన లభించింది. మైనార్టీలకు జగన్ ఎంత అన్యాయం చేశాడో లెక్కలతో వివరించారు. 165 కోట్ల రూపాయలు 33వేల మందికి దుల్హన్ పథకం చంద్రబాబు ఇచ్చినట్లు తెలిపారు..అయితే ఆ పథకం జగన్ ఎందుకు నిలిపివేశాడో మైనార్టీలకు జగన్ సమాధానం చెప్పాలన్నారు. అలాగే నాసిరకం మద్యం, గంజాయి అరికట్టడంలో జగన్ పూర్తి విఫలం చెందాడని విమర్శించారు. రాష్ట్రానికి ఏ కంపెనీ రాకుండా అడ్డుకుని యువతకి ఉద్యోగాలు లేకుండా చేశాడన్నారు. తిరిగి రాష్ట్రం అభివృద్ధి సాధించాలంటే... సంక్షేమ పథకాలు అందరికీ అందాలంటే ఎన్డీయే అధికారంలోకి రావాలి. తరువాయి 2లో..

# వైభవంగా సత్యమ్మ అమ్మవారి రథోత్సవం



నందిగామ,ఏప్రిల్23,మేజర్ న్యూస్: మండలం లోని అంబారుపేట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సత్యమ్మ అమ్మవారి ఆలయ జాతర మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.ఉత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు మంగళవారం ఆలయ ఈవో పామర్తి సీతారామయ్య పర్యవేక్షణలో ఆలయ అర్చక స్వాములు నందిగామ సుబ్బారావు శర్మ వేద పండితులు దుర్భాకుల రఘునాథ శర్మ అవధానిఆధ్వర్యంలో శ్రీ సత్యమ్మ అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు విశేష కుంకుమార్చనలు మూలమంత్ర హోమాది క్రతువులు, పూర్ణాహుతి పూజలు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం పూలు విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించిన రథంపై శ్రీ సత్యమ్మ అమ్మవారి ఉత్సవమూర్తినిఏర్పాటు చేసి మేళ తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో పలు గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారి నామస్మరణ తో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

(మొదటిపేజీ తరువాయి)

# చంద్రబాబుతోనే మహిళాభ్యుదయం సాధ్యం

పథకాల ద్వారా మహిళలను మరింత పోత్సహించనున్నారన్నారు. మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను



విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథం (చిన్ని)కు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో పట్టణ టీడీపీ పార్టీ మరియు జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# వెనిగండ్ల రామును అసెంబ్లీకి పంపించాలి

వెనిగండ్ల రాము ఖాకీ దుస్తులు వేసుకోవటం తెలుగుదేశం కార్యకర్తలకు



మరింత ఉత్సాహం ఇచ్చిందన్నారు. గుడివాడ నియోజకవర్గ ప్రజలు ఎన్డీయే కూటమి అభ్యర్థిగా వెనిగండ్ల రాముని గెలిపించుకోవాలని అతృతతో ఎదురుచూస్తున్నారని తెలిపారు.

ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జగన్ మోహన్ రావులతో పాటు వేలాది మంది బిజెపి, టిడిపి, జనసేన కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# కొడాలి నాని ఎన్నికల ప్రచారం

అడుగడుగునా మంగళ హారతులతో మహిళా సోదరీమణులు స్వాగతం పలికారు. ప్రచారంలో భాగంగా వార్డులోని వివిధ వర్గాల ప్రజానీకంతో మమేకమవుతు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్న రావాలి.. జగనన్న కావాలన్నారు. సంక్షేమ పథకాలు ప్రతీ ఇంటికి అందాలంటే.. అభివృద్ధి ప్రతి ప్రాంతంలో జరగాలంటే జగన్ ముఖ్యమంత్రి కావాలన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని చంద్రబాబుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎన్నికలు రాకముందే వాలంటీర్లను తీసేశాడని దుయ్యబట్టారు. చంద్రబాబు, కూటమిని బంగాళాఖాతంలో కలపవల్సిన సమయం వచ్చిందని తెలిపారు. అందరం సమాయత్తమై చంద్రబాబు దొంగ మాటలు నమ్మవద్దని సూచించారు. ఆయన అధికారంలో ఉన్నప్పుడు ఒక్కటైనా మంచి పని చేశారా అని కొడాలి నాని ప్రశ్నించారు. రైతులకు రుణమాఫీ, ఉచిత కరెంట్, ఆడపిల్ల పుడితే లక్ష రూపాయలు ఇలాంటి రకరకాల మాయమాటలు చెప్తున్నారని, అలాంటి వారికి బుద్ధి చెప్పాలని కొడాలి నాని ప్రజానీకానికి విజ్ఞప్తిచేశారు. నిరంతరం మీకు అండగా ఉంటున్న సీఎం జగనన్నకు ఈ ఎన్నికల్లో ఓటెయ్యాలని కొడాలి నాని పిలుపునిచ్చారు. గుడివాడ నియోజకవర్గ పరిధిలో గుడివాడ టౌన్, రూరల్,గుడ్లవల్లేరు మండలాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అనుబంధ విభాగాల నాయకులు, కొడాలి నాని అభిమానులు, పెద్ద సంఖ్యలో ప్రజానీకం పాల్గొన్నారు.

# ఎందుకు రద్దు చేశాడో సమాధానం చెప్పాలి

చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. కనుక ఎన్డీయే అభ్యర్థులైన సుజనా చౌదరిని, కేశినేని శివనాథ్ ను గెలిపించాలని కోరారు.

ఈ ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు ఆషా, జిల్లా మహిళ



అధ్యక్షురాలు ఉషారాణి, డివిజన్ పార్టీ ప్రెసిడెంట్ మురుగుర్తి ఈశ్వర్, , డివిజన్ సెక్రటరీ శ్యామ్ సుందర్ , డివిజన్ గ్రూప్ సభ్యులు గణేష్ గారు,జి సాయి గారు, సుబ్బారావు లతోపాటు బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎన్డీఏ గెలుపు మాదిగల గెలుపు-పేరెల్లి ఎలీషా మాదిగ

విజయవాడ పేరెల్లి ఎలీషా మాదిగ,మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(%వీ౯ూా%) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. పేరెల్లి ఎలీషా మాదిగ, మాట్లాడుతూ..

మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ మొత్తం కూడా ఎన్డీఏ కూటమి గెలుపు మాదిగల



గెలుపుగా, మాదిగ జాతి మొత్తం కూడా, ఎమ్మార్పీఎస్ నాయకత్వం మొత్తం కూడా పనిచేస్తుందని, మందకృష్ణ మాదిగ,మాదిగ జాతి 100 తారాల భవిష్యత్తు అయినటువంటి రిజర్వేషన్ల వర్గీకరణ అంశంగా ఆయన 30 సంవత్సర సంవత్సరాలుగా పోరాడుతానన్నారు. ఈ ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అనేది మాదిగ జాతి భవిష్యత్తు కోసం ఆయన పోరాటం చేస్తుండగా, ఈనాడు ఆంధ్రప్రదేశ్ లో జగన్మోహన్ రెడ్డి గారు అధికారంలోకి వచ్చిన ఇప్పటివరకు కూడా ఏనాడు వర్గీకరణ అంశం గురించి మాట్లాడలేదని, మాట్లాడకపోవడమే కాదు మాదిగల్ని మొన్న ఆంధ్రప్రదేశ్ లో ఎస్సీ రిజర్వ్ సీట్లు 29 ఉండగా, మాదిగలకు 10 మాత్రమే ఇచ్చరు. అలాగే పార్లమెంట్ స్థానాలు 4 ఉండగా, ఒకటి మాత్రం ఇచ్చి మాదిగ జాతికి ద్రోహం చేసే విధంగా జగన్ ప్రభుత్వం వ్యవహరిస్తుంది. వర్గీకరణ అంశంలో కేంద్రంలో దేశ ప్రధాని అయినటువంటి గౌరవ నరేంద్ర మోడీ గారు పెద్దన్న పాత్ర పోషించి ఫిబ్రవరిలో జరిగినటువంటి సుప్రీంకోర్టు విచారణలో కమిటీని ఏర్పాటు చేసి వర్గీకరణ అంశాన్ని ముందు తీసుకెళ్లి ప్రయత్నం చేశారు. అలాగే ఆంధ్రప్రదేశ్ లో చూసుకుంటే చంద్రబాబునాయుడు గారు అధికారంలోకి వస్తే వర్గీకరణ చేస్తాను. గతంలో చేశాను. వర్గీకరణ చేయడమే కాకుండా రాజ్యాధికారంలో మాదిగలకే భాగ్యస్వామ్యము ఇచ్చి మాదిగల అభివృద్ధికి పూర్తిగా తోడ్పడుతానని ఆయన హామీ ఇచ్చారు. కాబట్టి మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ లోని గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు, కూడా ప్రచార కమిటీలు వేసుకొని గ్రామస్థాయి నుండి ప్రతి ఒక్కరు కూడా పనిచేసి మాదిగల ఓట్లు మొత్తం కూడా ఎన్డీఏ కూటమి పడేవిధంగా మేమందరం కూడా ప్రచారంలోకి వెళ్తున్నాము. ప్రచారంలో భాగంగానే రేపు మాదిగ జాతి భవిష్యత్తు అనేది పూర్తిగా వివరిస్తూ జగన్ ప్రభుత్వం మాదిగ చేస్తున్నటువంటి ద్రోహాన్ని జనాల్లోకి తీసుకెళ్లి, ఎన్డీఏ కూటమిని గెలిపించుకుంటామని, అలాగే రేపు 30వ తారీఖున మందకృష్ణ మాదిగ, ముఖ్యఅతిథిగా ఉమ్మడి కృష్ణ జిల్లా సదస్సు విజయవాడలో జరగబోతుంది. ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఉన్నటువంటి ఎంఆర్పిఎస్ మరియు మాదిగ జాతి ప్రజలందరూ కూడా వేలాదిగా తరలివచ్చి ఆ రోజు జరగబోతున్నటువంటి సమావేశాన్ని విజయవంతం చేయాలని అన్నారు.

లిమంద వెంకటేశ్వరరావు మాదిగ,లి లిమాట్లాడుతూ...లి ఎన్నికల్లో ఎన్డీఏ గెలుపు మాదిగల గెలుపుగా ఈ రోజున మాదిగ జాతి మొత్తం పట్టుదలతో పనిచేస్తుందని తెలియజేసుకుంటా ఉన్నా ఈ ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ఓటమి మాదిగల పంతంగా మేము పనిచేస్తాము, ఈ 5 సంవత్సరాలు జగన్ మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నారంటే మరి మాదిగల ఓట్లు 64% ఆయనకు వేశారని, మాదిగల ఓట్లు వల్లే ఆయన 5 సంవత్సరాలు అధికారంలో ముఖ్యమంత్రిగా అధికారాన్ని ఇవ్వటం జరిగిందని, ఆయన అది మర్చిపోయి 5 సంవత్సరాలలో మాదిగల అభివృద్ధిని అనగదొక్కటమే ధ్యేయంగా పెట్టుకొని, ఆయన ఒక మాల మహానాడు నేతలాగా మాదిగల పట్ల వ్యవహరించడం జరిగింది. ఈ 5 సంవత్సరాల్లో ఒక్కసారి కూడా ఎస్సీ వర్గీకరణకు మేం కట్టుబడి ఉన్నాం. ఎస్సీ వర్గీకరణ చేసి సామాజిక న్యాయం చేస్తామని కూడా ఒక్కసారి కూడా మాట్లాడగా పోగా అసెంబ్లీ సాక్షిగా ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ వ్యతిరేకం అది అవ్వదు అని, మాకు వ్యతిరేకంగా మాట్లాడటం జరిగింది. మొన్న ఫిబ్రవరిలో సుప్రీం కోర్టులో జరిగినటువంటి ఎస్సీ వర్గీకరణ జరిగినటువంటి విచారణలో కూడాను రాష్ట్ర ప్రభుత్వం తరఫున లాయర్లు పెట్టకుండా మాకు అన్యాయం చేయడం జరిగింది. మాది కార్పొరేషన్ పెట్టాడు. కనీసం 5 సంవత్సరాలలో ఒక్క లోన్ కూడా ఇవ్వకుండా దగా చేశాడు. 29 అసెంబ్లీ సీట్లు ఉంటే 10 మాదిగలకు,

19 మాలలకి ఇవ్వడం జరిగింది. 4 పార్లమెంట్ సీట్లు ఉంటే ఒకటే మాదిగలుకి ఇచ్చి, 3 మాలలకు ఇవ్వటం జరిగింది. ఈ విధంగా జగన్మోహన్ రెడ్డి అనువణువునా మాలల కోసమే ప్రయత్నం చేస్తా ఉన్నాడు. పనిచేశాడు. కాబట్టి ఈ ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ఓటమే మా ధ్యేయంగా మేము పనిచేస్తా ఉన్నాం. ఎన్డీఏ అధికారంలోకి వస్తేనే అటు దేశంలోనూ, ఇటు రాష్ట్రంలోనూ, ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే మాదిగల భవిష్యత్తు ఉంటుందని, ఎన్డీఏ కూటమని రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన, కూటమిని అధికారంలో తీసుకురావడానికి సాయ శక్తులుగా, మేము నిద్రాహారాలు మారి పనిచేస్తామని,ఈ సందర్భంగా శపథం చేస్తున్నాం. ఈనెల 30వ తారీఖున మందకృష్ణ మాదిగ విజయవాడ వస్తున్నారని, ఆ రోజున వేలాదిమందితో పెద్ద ర్యాలీ చేసి, సభ చేసి మా శక్తి ఏంటో మా బలం ఏంటో మరి తెలియజేస్తామని అన్నారు. (సభా స్థలం ఇంకా నిర్ణయించలేదు) ఈ సమావేశంలో.లింగాల నరసింహులు, విజయవాడ సిటీ అధ్యక్షులు ఎమ్మార్పీఎస్ .కోట డానియల్ మాదిగ, ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ .నూక పోగు యేసు, రాష్ట్ర నాయకులు (%మీ౯ూా) %.గంటేడి సుజాత నాయుడు, రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు వికలాంగుల హక్కుల పోరాట సమితి (%ఎనూూ%) విజయవాడ మంద వెంకటేశ్వరరావు మాదిగ, ఎన్టీఆర్, కృష్ణ జిల్లా కన్వీనర్,.ఆదూరి నాగమల్లేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ . పేటేటి కిషోర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎన్టీఆర్ జిల్లా అధికార ప్రతినిధి పాల్గొన్నారు.



# వైఎస్సార్ సిపి ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) నామినేషన్ దాఖలు

**-నామినేషన్ జైత్రయాత్రలో 35 వేలమందికి పైగా పాల్గొన్న మచిలీపట్నం నియోజకవర్గ ప్రజలు**

**-2019 అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల నామినేషన్ల కన్నా అత్యధిక సంఖ్యలో హాజరైన అభిమానులు**

**-2024 అసెంబ్లీ ఎన్నికలలో పేర్ని నాని నామినేషన్ వేళ హాజరైన ప్రజానీకం**

మచిలీపట్నం, మేజర్న్యూస్ : స్థానిక కరగ్రహారం బాబా దర్గాను సందర్శించుకుని, హనుమాన్ జయంతి ఆశీస్సులు అందుకని నిండు పౌర్ణమి రోజున ఒక యువ కిశోరం ఉవ్వెత్తున ఎగిసింది.



విజయోస్తు.. దిగ్విజయోస్తూ అంటూ అశేష ప్రజానీకం కోలాహలంగా వెంట నిలవగా, సుల్తాన్ నగరం ఆంజనేయస్వామి దేవాలయ సందర్శనం, మచిలీపట్నం లోని శ్రీ కన్యకా పరమేశ్వరి ఆశీస్సులతో కుటుంబ సభ్యుల దీవెనలతో ప్రాణ సమానమైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానుల మద్దతుతో పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) రాజకీయ జైత్రయాత్ర మంగళవారం ఉదయం ఎంత ఉత్సాహంగా ప్రారంభమైంది. మచిలీపట్నం ప్రధాన వీధులలో 'జై జగన్ ..జై పేర్ని నాని.. జై పేర్ని కిట్టు అంటూ నినాదాల హోరుతో మారుమోగింది. చారిత్రాత్మక కోనేరు సెంటర్ సాక్షిగా యువనేత ప్రస్తానం ప్రారంభమైంది. వేలాదిమంది ప్రజలు మచిలీపట్నం నియోజకవర్గ రూరల్ అర్బన్ ప్రాంతాల నుంచి తరలిరాగా యువనేత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మచిలీపట్నం నియోజవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) నామినేషన్ ర్యాలీ ఎంతో కోలాహలంగా ప్రారంభమైంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ



మచిలీపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటీ చేస్తున్న యువ నాయకుడు పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) మంగళవారం ఉదయం మచిలీపట్నం కలెక్టరేట్ ప్రాంగణంలోని ఆర్డీవో కార్యాలయంలో 10-45 నిమిషాల సమయంలో రిటర్నింగ్ అధికారిణి ఎం.వాణికు నామినేషన్ పత్రాలు అందజేశారు. ముందుగా ఉదయం 9 గంటల సమయంలో కోనేరుసెంటర్ లో గల శ్రీ కన్యకా పరమేశ్వరీ ఆలయంలో తమ కుటుంబసభ్యులుతో పేర్ని కృష్ణమూర్తి (కిట్టు )ప్రత్యేకపూజలు చేశారు. ఆయన తన నివాసం నుంచి ఎన్నికల ప్రచార వాహనంపై తన తండ్రి మాజీ మంత్రి, స్థానిక శాసనసబులు, కృష్ణాజిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పేర్ని వెంకట్రామయ్య (నాని ), వైఎస్సార్ సి పి శ్రేణులు, కార్యకర్తలు, నాయకులతో కలిసి భారీ జనసందోహంతో, భారీ బైక్ ర్యాలీగా బయలుదేరి కలెక్టరేట్‌కు చేరుకున్నారు.



ఈ సందర్భంగా న్యాయవాదులు కలిపి రిటర్నింగ్ ఆఫీసర్‌కు నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ ర్యాలీలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నామినేషన్ దాఖలు కార్యక్రమంలో మాజీ మంత్రి మచిలీపట్నం శాసనసభ్యులు కృష్ణ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పేర్ని నానీ దంపతులు, మచిలీపట్నం నగరపాలక సంస్థ మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ, మాజీ మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ సలార్ దాదా, రాష్ట్ర గిడ్డంగుల శాఖ మాజీ చైర్మన్ బూరగడ్డ రమేష్ నాయుడు, మచిలీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్ గాడెల్లి డేవిడ్, డిప్యూటీ మేయర్లు మాడపాటి విజయలక్ష్మి, శీలం భారతి, మాజీ డిప్యూటీ మేయర్లు లంకా సూరిబాబు,



తంటిపూడి కవితా తామస్ నోబుల్, వైసీపీ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు పళ్లపోతు అంకబాబు, పలు డివిజన్ల కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జీలు అంకరాజు వార్డు ఇంచార్జిలు, వివిధ గ్రామాల సర్పంచులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గాజు గ్లాసు గుర్తు రద్దు చేయాలని డిమాండ్

**నవరంగ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ జలీల్ పి.సిలి**

లివిజయవాడ:రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో నవరంగ్ కాంగ్రెస్ పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం బకెట్ గుర్తును కేటాయించింది. రాష్ట్రంలో 175 ఎమ్మెల్యేలు 25 ఎంపీలు స్థానాల్లో నవరంగ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.



జనసేన పార్టీ రాష్ట్రంలో 21 ఎమ్మెల్యే స్థానాలకు మాత్రమే పోటీ చేస్తుంది. మాది జాతీయ పార్టీ కావడం వలన కొన్ని రాష్ట్రాల్లో గాజు గ్లాసు గుర్తు కేటాయించారు. రాష్ట్రంలో జనసేన పార్టీకి కేటాయించిన గాజు గ్లాసు గుర్తు రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అయన మాట్లాడుతు జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, ఎంపీ అభ్యర్థి వల్లభనేని బాలసౌరి, నాదెండ్ల మనోహర్ నాపై దౌర్జన్యం చేసి తుపాకీతో బెదిరించారు. ఎన్నికల పోటీ నుంచి నవరంగ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను తప్పుకోవాలని బెదిరింపులకు దిగుతున్నారు. నామినేషన్లు వేసిన మా అభ్యర్థులకు రక్షణ కరువైంది మా అభ్యర్థుల రక్షణకై కేంద్ర ఎన్నికల సంఘం రాహుల్ శర్మకు లేఖ రాశాము. రాష్ట్రంలో డిజిపి మా అభ్యర్థులకు ఎటువంటి రక్షణ కల్పించడం లేదు.మా కార్యాలయాలు ఇళ్లపై దాడులకు పాల్పడుతున్నారు.

ఎన్నికల్లో కేవలం ధనవంతులకు మాత్రమే పరిమితమా, ప్రజా స్వామ్యం ఉందా లేదా ఈ రాష్ట్రంలో నామినేషన్ల సమయంలో రిజర్వుడ్ అభ్యర్థులకు తగిన సర్టిఫికెట్లు మంజూరు చేయడంలో జాబ్ ఏం చేస్తున్నారు. రాష్ట్రంలో ఈ రెండు కుటుంబాలకు మాత్రమే స్వతంత్రం ఉందా ప్రజలు ధనవంతు లకు పెత్తందారులకు ఓటు వేయొద్దు ఎన్నికల్లో ఈవీఎంలు గెలుపును శాసిస్తున్నాయి. ఈవీఎంలు రద్దుచేసి బ్యాలెట్ తిరిగి తీసుకురావాలని కోరుతున్నాము. సార్వ త్రిక ఎన్నికల్లో భాజాపాకు 110 లోక్ సభ సీట్లు, రాష్ట్రంలో వైకాపాకు 10 నుంచి 11 ఎమ్మెల్యే సీట్లు మాత్రమే వస్తాయి.మా పార్టీ తరపు మహిళా అభ్యర్థులకు అధిక శాతం సీట్లు కేటాయించాం.మా పార్టీలోకి వస్తే ఎవరికైనా జెండాలు, బి ఫారాలు ఇస్తాము. ఆర్థికంగా సాయం చేస్తాం.రాష్ట్రంలో ముఖ్యమంత్రిపై రాయి ఇసిరారు. ఆయనకే రక్షణ లేదు మా అభ్యర్థులకు ఏమి రక్షణ ఉంటుంది. తక్షణమే డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డిని ఇంటెలిజెన్స్ చీఫ్ సీతారామాంజనేయులను మార్చాలని ఎన్నికల కమిషన్ను కోరాము. మా అభ్యర్థులకు రక్షణకై గన్ మెన్లను కేటాయించాలి మార్చకపోతే హైకోర్టు సుప్రీం కోర్టులలో పిటిషన్ వేస్తాం.ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా గారు ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని, లేదా ఎన్నికలను వాయిదా వేయాలి, అన్ని వర్గాల వారికి రక్షణ కల్పించాలని కోరుతున్నాం ఆయన తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

చల్లపల్లి,ఏప్రిల్23,మేజర్న్యూస్: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని చల్లపల్లి ఎమ్మీవో పి.వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక నారాయణరావునగర్ ఎంపీపీ పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 107 మంది విద్యార్థుల సంఖ్యతో పాఠశాల



జిల్లాలోనే పెద్ద పాఠశాలగా ఉందన్నారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కైతేపల్లి దాస్ పాఠశాల హెచ్ఎంగా ఉండటం, ఉపాధ్యాయుల అంకితభావం, ఉత్తమ విద్యాబోధనను ప్రశంసించారు. చల్లపల్లి రాజా హైస్కూల్ ఉపాధ్యాయులు రేణుప్రసాద్ వితరణతో ఐదు తరగతుల విద్యార్థులకు విద్యావిషయక అంశాల్లో బహుమతులు అందించారు. వక్కలగడ్డ స్కూల్ కాంప్లెక్స్ ఛైర్మన్ మట్టా రాజా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో హెచ్ఎం కైతేపల్లి దాస్, పీసీ ఛైర్మన్ ఎస్. రాధ, ఉపాధ్యాయులు చంద్రకుమారి, విజయదుర్గ, రాధారాణి, దుర్గాప్రసాద్లు పాల్గొన్నారు. ఐదు తరగతుల విద్యార్థులకు విద్యావిషయక అంశాల్లో బహుమతులు అందించారు.

# చల్లపల్లి మండలంలో వైసీపీకి మరో షాక్

మచిలీపట్నం, మేజర్న్యూస్ : వైసీపీ మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పఠాన్ కరీముల్లాఖాన్ తన పదవికీ పార్టీకి రాజీనామా చేశారు. ఇప్పటికే పలువురు నాయకులు బాలసౌరి, బుద్ధప్రసాద్ లతో కలిసి నడవటం, పలువురు జనసేన పార్టీలో చేరిన సంగతి తెలిసిందే. తాజాగా చల్లపల్లికి చెందిన వైసీపీ సీనియర్ నాయకుడు, వైసీపీ మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పఠాన్ కరీముల్లా ఖాన్ తన పదవికీ...పార్టీకి రాజీ నామా చేస్తున్నట్లు ప్రకటించారు. వైసీపీ స్థాపించిన నాటి నుంచీ పార్టీకి చిత్తశుద్ధితో పనిచేస్తున్న తన పట్ల పార్టీ నేతలు చులకన భావంతో వ్యవహరించటం బాధ కలిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు వైసీపీ నేతల తీరు నచ్చక పార్టీని వీడుతున్నట్టు ప్రకటించారు. చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి మద్దతు తెలిపారు. మైనార్టీ ఐక్యవేదిక, ముస్లిం..మైనార్టీ, ప్రజాసంఘాలను కలుపుకుని మచిలీపట్నం పార్లమెంట్ కూటమి అభ్యర్థి వల్లభనేని బాలసౌరి, అవనిగడ్డ నియోజకవర్గ కూటమి అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్ విజయానికి కృషి చేస్తామని తెలిపారు.



# భవజ్ఞ సాయికి సన్మానం

చల్లపల్లి,ఏప్రిల్23,మేజర్న్యూస్: పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన కె.భవజ్ఞ సాయిని టీడీపీ నేతలు ఘనంగా సన్మానించారు. చల్లపల్లి మండలం పాగోలులోని ఎన్టీఆర్ మోడల్ స్కూలు విద్యార్థిని భవజ్ఞ సాయి 597 మార్కులు సాధించి చల్లపల్లి మండలంలో ప్రథమ స్థానంలో నిలవటంతోపాటు రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంకును సాధించింది. ఉత్తమ ఫలితాలు సాధించినందుకు విద్యార్థిని భవజ్ఞ సాయిని, ప్రిన్సిపాల్ జి. మదుసూధనరావులను వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావులు దుశ్శాలువాలతో సత్కరించారు. ఎన్టీఆర్ మోడల్ స్కూల్ను సమర్థవంతంగా నడుపుతున్న మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి ఆశయాలకు అనుగుణంగా పాఠశాలలో విద్యాభ్యాసం జరుగుతుండటం, ఉత్తమ ఫలితాలు సాధించటం సంతోషకరమని వారు తెలిపారు.



# ప్రజావ్యతిరేక పాలనకు చరమగీతం పాడి జగన్ ను ఇంటికి సాగనంపుదాం

**-కేశినేని జానకి లక్ష్మీ**

**-29వ డివిజన్ లో ఇంటింటికి ఎన్నికల ప్రచారం**

**-ప్రచారంలో పాల్గొన్న కేశినాథ్ తనయురాలు కేశినేని స్నిగ్ధ**

విజయవాడ: రాష్ట్రంలో జగన్ తన ఐదేళ్లపాలనలో అరాచకం మాత్రమే చేశాడు. ప్రజలకు చేసింది శూన్యం మాత్రమేనని కేశినేని జానకి లక్ష్మీ అన్నారు. బిజెపి, జనసేన బలపరిచిన టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి



కేశినేని శివనాథ్, సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ మంగళవారం ఉదయం 29వ డివిజన్ లో కేశినేని జానకి లక్ష్మి,తన తనయురాలు కేశినేని స్నిగ్ధతో కలిసి



ఇంటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 29 డివిజన్ మధురానగర్ లోని నేతాజీ కాలనీ ఫస్ట్ లైన్ నుంచి ఏడో లైన్ వరకు ఈ ఎన్నికల ప్రచారం సాగింది. ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఓటర్లను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలో రాగానే చంద్రబాబు నాయకత్వంలో కేశినేని శివనాథ్, బొండా ఉమామహేశ్వరరావు పరిష్కారిస్తారని చెప్పారు. కూటమి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని కనుక ఎన్డీయే అభ్యర్థులకి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. అలాగే ఈ అవినీతితో అరాచక పాలన చేసిన జగన్ ను ఇంటికి పంపించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమం లో డివిజన్ ఇన్చార్జి నెక్కంటి ప్రసాద్ , డివిజన్ ప్రెసిడెంట్ పి.వి.ఆర్., సెక్రటరీ సూరి, అంగిరేకుల వెంకట రాంబాబు, వెంకన్న, అరవింద్, ప్రసాద్, రత్తయ్య , సత్యనారాయణ,పైడి రాజు, కొండల రావు , జయరాం,రాజీ,రేణుకా, ఝాన్సీ, జనసేన పార్టీ ప్రెసిడెంట్ కెంబురి కృష్ణ,



భవాని, రమణ లో పాటు బిజెపి, టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## సుజనా విజయం కోసం రామయ్య ప్రచారం

విజయవాడ:విజయవాడ పశ్చిమలో సుజనా విజయం కోసం టీడీపీ మాజీ కార్పొరేటర్, 41,42 డివిజన్ల క్లస్టర్ ఇన్ చార్జ్ యేదుపాటి రామయ్య అలుపెరుగని ప్రచారం చేస్తున్నారు. విజయవాడ ఎంపీగా కేశినేని చిన్ని కోసంతోపాటు పశ్చిమలో సుజనాను గెలిపించాలంటూ ఇంటింటికీ తిరిగి



ప్రచారం చేస్తున్నారు. 42వ డివిజన్ లో మంగళవారం రామయ్య, ఇతర నేతలు ఇంటింటికీ తిరిగి ఎన్డీఏ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. రామయ్య వెంట బూత్ ఇన్ చార్జ్ లు నెలకుర్తి వెంకటరావు, అన్నాబత్తిన శ్రీనివాస్, మైనంపాటి రమేష్, కాశీ, పత్చవ మల్లికార్జున, వెంకట్, మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారుల దాహార్తి తీరుస్తున్న తాళ్లూరి ఫిల్లింగ్ స్టేషన్

నందిగామ, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్:మధుర రోడ్డు లో గల తాళ్లూరి ఫిల్లింగ్ స్టేషన్ మండుటెండల్లో వచ్చే వాహనదారులకు, పాదచారులకు సేద తీరుస్తూ గత పది రోజుల నుంచి శీతల పానీయాలు నిమ్మరసం, రస్నా, మజ్జిగ ఇస్తూ ప్రజల దాహార్తిని తీరుస్తున్నారు.రోడ్డు వెంబడి వెళ్లే బాటసారులకు కూడా శీతల పానీయం ఇచ్చి సేద తీరుస్తున్నాయి.మండే వేసవి కాలంలో శీతల పానీయాలు ఇవ్వడం వాహనదారులు తాళ్లూరి బంకు యాజమాన్యాన్ని స్థానికులు కొనియాడుతున్నారు.





# మహిళల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న బొండా సుజాత

విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :సింగ్ నగర్ సెంట్రల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం సెంట్రల్ నియోజకవర్గ మహిళల ఆత్మీయ సమావేశంలో టిడిపి పొలిట్ బ్యూరోసభ్యులు సెంట్రల్ నియోజకవర్గ బిజెపి, జనసేన, బలపరిచిన తెలుగుదేశం అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావు సతీమణి బొండా సుజాత పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ యువతకు భారత దేశంలోనే కాక, ప్రపంచవ్యాప్తంగా విద్య,ఉపాధి అవకాశాలు కల్పించిదని చెప్పారు.ఆనాడు నారా చంద్రబాబు నాయుడు ముందు చూపుతో సాఫ్ట్వేర్ రంగంలో విప్లవం అనేక యూనివర్సిటీలో తీసుకొని వచ్చి, హైదరాబాదు నగరానికి ధీటుగా సైబరాబాద్ నగరాన్ని నిర్మించి, ప్రపంచ పటములో హైదరాబాదు కు సాఫ్ట్వేర్ హబ్ గా గుర్తింపును ఇచ్చారని,ఈరోజు జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ఉపాధి అవకాశాలు లేక,నిరుద్యోగ భృతి లేక, యువకులు, విద్యార్థులు, సాఫ్ట్వేర్ ఉద్యోగులు విలవిల లాడుతున్నారు. ఈరోజు మహిళల సమస్యలు తెలుసుకోవడానికి తెలుగుదేశం పార్టీ నాయకులుగా మేము ఇంటి-ఇంటికి వెళ్తుంటే , మహిళలు తమ బాధలు చెప్పుకుంటున్నారని,అనేక సమస్యలు,నిత్యావసర ధరలు పప్పు, ఉప్పు, సరుకులు అన్ని ఆకాశాన్ని అంటుతున్నాయి అని, తెలుగుదేశం ప్రభుత్వంలో రూ.500 రూపాయలు వచ్చే కరెంటు చార్జీలు, ఈరోజున రూ.2500 వరకు వస్తుందని,కూలి పనులు చేసుకునే వారు ఎలా కడతారని ఆవేదన వ్యక్తం చేశారు.

దీనికి తోడు ఎప్పుడు కూడా గత ప్రభుత్వాలు ఏవి కనీవినీ ఎరుగని రీతిలో కరెంటు చార్జీలు, ఇంటి పన్ను ,నీటి పన్ను, అలాగే ఎప్పుడు కలలో కూడా ఊహించలేనటువంటి చెత్త మీద పన్నేసినటువంటి ఈ ప్రభుత్వం, ప్రజలపై మరింత భారాన్ని మోపి, పసి పిల్లలు తాగే పాల మీద లీటరుకు రూ.10 రూపాయలు పైనే పెంచారని తెలిపారు.

మరలా చంద్రన్న ప్రభుత్వం రావాలి, విద్యార్థుల, నిరుద్యోగుల జీవితాలు బాగుపడాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో 28 వ డివిజన్ కార్పొరేటర్ వీరమాచినేని లలిత, సెంట్రల్ నియోజకవర్గ అధ్యక్షురాలు దాసరి



ఉదయశ్రీ,పైడి తులసి, ఎరుబోతు శ్రావణి,పిరియ జగదాంబ, సంధి రెడ్డి గాయత్రి, మాచర్ల పావని,పలగాని భాగ్యలక్ష్మి,%ూఎ% ఫర్విన్,లబ్బా దుర్గ , కల్యాణి, సత్య లీల ఈశ్వరి, సావిత్రీ, శృతి , శివ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# కోలాహలంగా సిపిఎం అభ్యర్థి వెంకటేశ్వరరావు నామినేషన్

గన్నవరం,ఏప్రిల్23, మేజర్ న్యూస్:గన్నవరం లో సిపిఎం అభ్యర్థి కళ్ళం వెంకటేశ్వరరావు కోలాహలంగా నామినేషన్ బుధవారం వేశారు. వందలాది మంది పార్టీ నాయకులు కార్యకర్తలు, జెండాలు చేతబూని జాతీయ రహదారిపై కదం తొక్కారు. చింతపల్లి పాపారావు భవనం వద్ద ప్రారంభమైన ర్యాలీ గాంధీ బొమ్మ సెంటర్, శాంతి థియేటర్ సెంటర్, బస్టాండ్ సెంటర్ వరకు సాగింది. అక్కడ నుంచి అప్సర సెంటర్ మీదుగా ఎన్టీఆర్ బొమ్మ సెంటర్ కు చేరింది. ప్రజా నాట్యమండలి కళాకారులు, డప్పు కళాకారులు తమ విన్యాసాలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులుపి.మధు, వి. ఉమామహేశ్వరరావు, వై.వెంకటేశ్వరరావు, సిపిఎం జిల్లా కార్యదర్శివై.నరసింహారావు, జిల్లా నాయకులు ఆర్. రఘు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వింత సంజీవరెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి తాతయ్య, సిపిఎం పార్టీ గన్నవరం అభ్యర్థి కళ్ళం వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి గొల్లు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# నాదేవుడు పవన్ కళ్యాణ్ అన్న పోతిన మహేష్ ఎలా రాక్షసుడయ్యారు

### జనసేన నేత బొలిశెట్టి వంశీకృష్ణ

విజయవాడ,ఏప్రిల్ 23, మేజర్‌న్యూస్:జనసేన పార్టీలో 8 సంవత్సరాలుగా అనేకమైన పదవులు పొంది పేరు ప్రఖ్యాతలు సంపాదించి ఆ స్థాయిలోకి రావడానికి పవన్ కళ్యాణ్ గారే కారణం , నాదేవుడు పవన్ కళ్యాణ్ అని చెప్పిన పోతిన మహేష్ నేడు ఎలా రాక్షసుడు అయ్యాడు సమాధానం చెప్పాలని బొలిశెట్టి వంశీకృష్ణ ప్రశ్నించారు. జనసేన పార్టీలో ఉంటూ పార్టీకి రాజీనామా చేయకుండా వైసీపీ నాయకులువైవి సుబ్బారెడ్డిని కలిసిన మాట వాస్తవ కాదా, నైనవరం కొండ దగ్గర వెల్లంపల్లి శ్రీనివాస్ ని కలిసిన మాట వాస్తవ కాదా, గౌతంరెడ్డిని కలిసిన మాట వాస్తవమా కాదా, అయోధ్య రామ రెడ్డి నీ కలిసి ప్యాకేజీ డబ్బులు తెచ్చుకున్న మాట వాస్తవమా కాదా వీటన్నిటికీ సమాధానం చెప్పాలి పోతిన మహేష్ గారు, పవన్ కళ్యాణ్ గారు మా రాజకీయం జీవితాన్ని మా ప్రయాణం చంపేశారు అందుకనే మా పునర్జన్మలో వైసీపీలో జాయిన్ అని చెప్పి చెప్తున్నారు మహేష్ గారు అది ముమ్మాటికీ తప్పు ఒక చిన్న కోఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ పదవి కోసం విజయవాడ నగరం మొత్తం తిరుగుతూ ఓట్లు కోసం తిరిగినట్టువంటి వ్యక్తివి నువ్వు పవన్ కళ్యాణ్ బీసీ నాయకుడిగా నిన్ను అగ్రిగోల్డ్ ప్రతినిధిగా జనసేన పార్టీ తరపున అలాగే 2018 లో విజయవాడ నగర అధికార ప్రతినిధిగా నేను అపాయింట్ చేసి బతికించారు తర్వాత కృష్ణాజిల్లాలో జిల్లా కోఆర్డినేటర్ గా మళ్లీ నిన్ను రాజకీయంగా బతికించారు, 2019 అసెంబ్లీ ఎలక్షన్లో కమ్యూనిస్టులతో నీకోసం గట్టిగా మాట్లాడి పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థిగా నీకు అవకాశం ఇచ్చి మళ్లీ నిన్ను బతికించారు, రాష్ట్ర అధికార ప్రతినిధిగా పశ్చిమ నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జిగా పదవి ఇచ్చి మళ్లీ నిన్ను బతికించారు పవన్ కళ్యాణ్ గారు, 2021లో కార్పొరేషన్ పంచాయతీ ఎలక్షన్ కి కృష్ణాజిల్లా ఎన్నికల ఇన్చార్జిగా పదవి ఇచ్చి ఆ సందర్భంలో మీరే చెప్పారు ఇంత పెద్ద బాధ్యత నాకు అప్పజెప్పి నా చేత బీఫామ్ మీద సంతకాలు పెట్టేటట్లుగా నా చేతుల మీద బీఫాంలో జిల్లా అంతా కూడా ఇచ్చే అవకాశాన్ని పవన్ కళ్యాణ్ గారు ఇచ్చారని చెప్పి గతంలో మళ్ళీ మీరు చెప్పిన మాట ఒక్కసారి గుర్తు చేసుకోండి పోతిన మహేష్ గారు, విజయవాడ నగర అధ్యక్షుడుగా పదవి ఇచ్చి మళ్లీ బతికించారు , ఒక బీసీ నాయకుడిగా పార్టీ తరపున పోరాడుతావని నిలబెడతావని ఎంతో నమ్మకంతో పవన్ కళ్యాణ్ గారు ఇన్ని బాధ్యతలు మీకు అప్పజెప్పిన ఏ రోజు కూడా మేము ఎవరూ కూడా అసూయ చెందలేదు బాధపడలేదు పవన్ కళ్యాణ్ గారు మీ మీద పెట్టుకున్నటువంటి అపారమైన నమ్మకం మీకు ఇచ్చే ప్రాధాన్యత చూసి మేమంతా కూడా నగర అధ్యక్షుడిగా మీ వెంట నడిచాం, ఆ క్రమంలోనే మీతో పాటు కూడా అనేకమైన కేసుల్లో నేను కూడా ఉన్నాను అన్న సంగతి మర్చిపోమాకండి. పోతున్న మహేష్ గారు, విజయవాడ నగరంలో జనసేన పార్టీ మీ మీ ఒక్కరి వల్ల పార్టీ ఎదగలేదండి



విజయవాడ మూడు నియోజకవర్గాల జనసేన సైనికులు వీర మహిళలు నాయకులు కృషి పట్టుదలతో ఈ రోజున ప్రజల్లోకి జనసేన పార్టీ చొచ్చుకు పోతుంది, మీరు జనసేన పార్టీకి రాజీనామా చేసి మీరు బయటికి వెళ్తే మీ ఎనక ఒక్క జనసేన నాయకుడు గాని నాయకురాలు గాని వీర మహిళలు కార్యకర్తలు ఎవ్వరూ లేరు, మీ ఎనక వైసిపి పార్టీలకు వచ్చిన వాళ్లంతా కూడా మీరు పెంచి పోషించిన మీ జీతగాళ్ళే వాళ్ళు ఎవరు కూడా జనసేన పార్టీ సభ్యులు కాదు, పవన్ కళ్యాణ్ గారు పొత్తుల్లో భాగంగా బిజెపి పార్టీకి ఇవ్వాల్సిన పరిస్థితిని మిమ్మల్ని మూడుసార్లు పిలిచి మాట్లాడి తప్పకుండా రాబోయే మన ప్రభుత్వం నీ రాజకీయ భవిష్యత్తుని చూసుకునే బాధ్యత నాది అని మీకు హామీ ఇచ్చినా కూడా కేవలం ప్యాకేజీ కోసం ఈరోజు నా వైసీపీ పార్టీలోకి వెళ్ళడమే కాకుండా ఎనిమిది సంవత్సరాల నుంచి దేవుడు ఆయన ఆశయాల కోసం ఆయన వ్యక్తిత్వం కోసం పాటుపడతానని చెప్పినటువంటి అదే నోరు తో ఈ రోజున రాక్షసుడు అని మీరు మాట్లాడుతూ ఉంటే ప్రజలు మిమ్మల్ని ఒక బఫుల్ల చూస్తున్నారు పోతిన మహేష్ గారు, రాజకీయాలకి సినిమాలకి లింకులు పెడుతూ సంబంధం లేకుండా జగన్ రెడ్డి ఇచ్చిన ప్యాకేజీ కోసం పవన్ కళ్యాణ్ గారిని నాదెండ్ల మనోహర్ గారిని పదే పదే విమర్శిస్తూ రోజురోజుకి మీ ప్యాకేజీ పెంచుకోవడానికి మీ మాటలు అర్థం అని ఈ రాష్ట్ర ప్రజలందరూ కూడా గమనించారు పోతిన మహేష్ గారు, వైసీపీ పశ్చిమ నియోజకవర్గం ఎవరు కూడా నీ రాకని కార్పొరేటర్లే కానీ డివిజన్ అధ్యక్షులు గాని వైసీపీ కార్యకర్తలు కూడా నిన్ను స్వాగతించలేదు ఒక్కలుంటే ఒక్కళ్ళు కూడా మీ ఆఫీస్ కి వచ్చి ఒక్కసారి శాలువా గాని ఒక్క కరచాలనం చేసింది లేదు పోతిన మహేష్ గారు, మొన్న కేశినేని నాని నామినేషన్ కార్యక్రమంలో వ్యాన్ ఎక్కి ఆయనకి నువ్వు శాలువా కప్పే క్రమంలో నిన్ను కనీసం కేశినేని నాని పక్కన ఉండే వ్యక్తులు ఎవరు కూడా నీకు కనీసం ముందుకు రావడానికి కూడా అవకాశం లేకుండా ఎనక నుండి శాలువా వేసే పరిస్థితి ఆ ఫోటో చూస్తేనే అర్థమవుతుంది వాళ్లు నిన్ను ఒక వైసీపీ రాష్ట్ర జెండా కూలీ గానే చూస్తున్నారు పోతిన మహేష్ గారు, ఇకనైనా బుద్ధి తెచ్చుకొని మీ అభ్యర్థులు ఏదైతే ప్యాకేజీ తీసుకున్నారు ఆ ప్యాకేజీ కనుగుణంగా వైసీపీ అభ్యర్థుల కోసం తిరగండి అంతేగాని తెల్ల పేపర్ లాగా కడిగిన ముత్యం లాంటి పవన్ కళ్యాణ్ గారిని విమర్శించడం అంటే ఆకాశం మీద ఉమ్మేయటం లాంటిదే అది తిరిగి మీ మొహం మీద పడుతుంది పోతిన మహేష్ గారు, ఇంకోసారి పవన్ కళ్యాణ్ గారి మీద అవార్కులు చవాకులు పేలితే మర్యాద గా ఉండదు అని హెచ్చరిస్తున్నాను.

జనసేన నాయకులు కామెళ్ళసోమనాదం, దాకమర్రి నాగేష్ , నల్లారి సాయి నాగు యాంపాటి ప్రభుజి, దాసరి నాగరాజు, కెంబూరి కృష్ణ, కుప్పాల శ్రీనివాస్, చిగుళ్ల దుర్గాప్రసాద్, పోలాకి సురేంద్రబాబు, అలియా బేగం, పాల రజిని ,కెంబూరి భవాని,పసుపులేటి విజయలక్ష్మి ,శానంపూడి శిరీష, పాల్గొన్నారు.

---

# గెలిపించండి...సమస్యలు పరిష్కరిస్తా..

### ఉమ్మడి అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్

కృత్తివెన్ను ఏప్రిల్ 23, మేజర్ న్యూస్: రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా పెడన నియోజకవర్గం నుంచి పోటీ చేయడం జరుగుతుందని మీరందరూ విజయాన్ని అందిస్తే మీ సమస్యలను



పరిష్కరించేందుకు కృషి చేస్తానని కాగిత కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని మాట్లం పంచాయతీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో అరాచక పాలన కొనసాగుతోందని ఆ పాలనకు చరమగీతం పాడే రోజు దగ్గర్లోనే ఉందన్నారు. అందరం కలిసి సమిష్టిగా పనిచేసి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి స్థానంలో ఉంచేందుకు అహర్నిశలు పాటుపడతామని పిలుపునిచ్చారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఎన్డీయే ప్రభుత్వం లో మహిళలకు పెద్దపీట వేయడం జరుగుతుందని తెలిపారు. సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్ల ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. తల్లికి వందనం పేరుతో చదువుకునే ప్రతి పిల్లవాడికి రూ. 15 వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. పింఛన్ రూ .4 వేలు అందిస్తామని అలాగే నిరుద్యోగ భృతి ప్రతినెలారూ. 3వేలు అందిస్తామని హామీ ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి ఓటు సైకిల్ గుర్తుపై,ఎంపి అభ్యర్థి ఓటు గాజు గ్లాసు పై వేసి అఖండ మెజారిటీని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ఒడుగు తులసిరావు, ప్రధాన కార్యదర్శి పిన్నెంటి రత్తయ్య, జనసేన మండల పార్టీ అధ్యక్షులు పాశం నాగమల్లేశ్వరరావు, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ పడవల కొండలరావు, మాట్లం సర్పంచ్ తిరుమాని పాండు, నాయకులు బర్రె సారథి, తిరుమాని పరశురాముడు, నాగిడి చెన్నకేశవరావు, నెక్కంటి భాస్కరరావు,బస్వాని బంగారు రాజు, పాలపర్తి ప్రకాష్, తాతాజీ,దాసరి బాలజేసు, నడకుదుటి ఆంజనేయులు, నీలిపూడి సర్పంచ్ పాశం కృష్ణ, కొక్కిలిగడ్డ ఏసురాజు,కేదార్, దానయ్య, వెంకటరెడ్డి, తమ్ము మురళి, తమ్ము వీర్రాజు మరియు తెలుగు దేశం, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారత్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్సు అవార్డు అందుకున్న ప్రొఫెసర్ ఆర్.దుర్గా ప్రసాద్




మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : ఈ నెల 21న ఆంధ్ర యూనివర్సిటీ వేదికగా దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన పలు ఇంజనీరింగ్ కళాశాలలకు సంబంధించి నైపుణ్యం గల అధ్యాపకులను ఎంపిక చేసి భారత్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్సు అవార్డు తో సత్కరించారు. దీనికి కృష్ణా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల లోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆర్.దుర్గా ప్రసాద్ ఎంపికయ్యారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన అఖిల భారత సాంకేతిక విద్యామండలి ప్రధాన సమన్వయకర్త ఆచార్య బుద్ధా చంద్రశేఖర్, ఆంధ్రా యూనివర్సిటీ ఉపకులపతి ప్రసాద రెడ్డి చేతుల మీదుగా దుర్గా ప్రసాద్ ఈ అవార్డు స్వీకరించారు. కృష్ణా యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య జి.జ్ఞాన మణి, రిజిస్ట్రార్ ఆచార్య కె.శోభన్ బాబు దుర్గా ప్రసాద్ కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.



## దేవినేని అవినాష్‌కి మద్దతుగా సోదరి ప్రచారం

విజయవాడ,ఏప్రిల్ 23, మేజర్‌న్యూస్: తూర్పు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి దేవినేని అవినాష్ గెలుపుని ఆకాంక్షిస్తూ అతని సోదరి దేవినికి క్రాంతి 13వ డివిజన్ పాలకేంద్రం స్ట్రీట్,కోనేరు స్ట్రీట్ లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి ఓటర్లను కలిశారు.. వైసిపి హయాంలో జరిగిన అభివృద్ధి సంక్షేమాన్ని వివరించి ఆమె ఓట్లు అభ్యర్థించారు.. కష్టపడి పనిచేసే అవినాష్ నీ గెలిపించాలని ఆమె కోరారు.. జగన్ హయాంలో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు జరిగాయని ఆమె గుర్తు చేశారు.. నియోజకవర్గం మరింతగా అభివృద్ధి చెందాలంటే విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని నాని కి, తూర్పులో అవినాష్ కి రాష్ట్రంలో జగన్ గెలవాలని ఆమె అన్నారు.. ఈ కార్యక్రమంలో 13వ డివిజన్ ఇంచార్జ్ రమాయణపు శ్రీనివాస్,స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలశౌరి తరపున తనయుడు నామినేషన్

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : మచిలీపట్నం పార్లమెంటు నియోజకవర్గానికి జనసేన పార్టీ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి తరపున వారి కుమారుడు వల్లభనేని అనుదీప్ రెండు సెట్ల నామినేషన్లను రిటర్నింగ్ అధికారి జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ కి అందజేశారు.





# జనసంద్రమైన గుడివాడ పట్టణం

**–భారీ జనసందోహం నడుమ వెనగండ్ల నామినేషన్**

**– భారీగా తరలివచ్చిన ప్రజలు, అభిమానులు**

గుడివాడ, మేజర్ న్యూస్: ఊహలకు అందని విధంగా తరలివచ్చిన ప్రజలు, అభిమానులు, కార్యకర్తలు నడుమ గుడివాడ చరిత్రలో నిలిచిపోయేలా జనసేన, బిజెపి కూటమి బలపర్చిని టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము నామినేషన్ కార్యక్రమం మంగళవారం అట్టహాసంగా జరిగింది. రాజేంద్రనగర్లోని వెనిగండ్ల స్వగృహము వద్ద వెనిగండ్ల రాము తన నామినేషన్ ర్యాలీని ఉదయం ప్రారంభించారు. అభిమానులు ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై ఎంపి అభ్యర్థి వల్లభనేని బాలశౌరి, మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, మాజీ ఎంపి కొనకళ్ళ నారాయణ, అర్బన్ బ్యాంక్ ఛైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య(బాబీ), బిజెపి జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ శ్రీరాజబాబు, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్ తో కలిసి గతంలో అన్న నందమూరి రామరావు గతంలో ఎన్నికల సమయంలో ఉపయెగించే ఖాకీ దుస్తులతో వెనిగండ్ల రాము ప్రజావందనం, నృత్యం చేస్తూ ర్యాలీగా సాగారు. తొలుత అయన స్వగృహం వద్ద సర్వమత





ప్రార్ధనలు చేసారు. అనంతరం బైపాస్ రోడ్డు, ఏలూరు రోడ్డు, నెహ్రూచౌక్, మార్కెట్ సెంటర్, మెయిన్రోడ్, వాసవీ చౌక్, బస్టాండ్, మీదుగా ఆర్.డి.ఓ. కార్యాలయానికి ర్యాలీగా చేరుకున్నారు. ఎన్నికల అధికారిణి పద్మావతికి రెండు సెట్ల నామినేషన్ పత్రాలను టిడిపి అభ్యర్థి వెనిగండ్ల అందజేశారు.

**కులరాజకీయాలను రెచ్చకొట్టడం బాధాకరం – వెనిగండ్ల**

నందమూరి తారకరామారావు జన్మించిన గడ్డపై తిరిగి తెలుగుదేశం జెండాను తిరిగి రెపరెపలాడిస్తానని టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము అన్నారు. నామినేషన్ అనంతరం విలేకర్లుతో మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కొడాలి గత 20 ఏళ్ళుగా నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి చేయకుండా నేడు ప్రజలను రెచ్చగొట్టేందుకు కుల, మతా, ప్రాతీయ, విభేదల రాజకీయాలకు తెరలేపారని విమర్శించారు. నాని తన కుటుంబసభ్యులను హైదరాబాద్లో లో ఉంచటమే కాకుండా ఎప్పుడో చుట్టం చూపుగా గుడివాడ వచ్చే నాని తనను వేరే ప్రాంతానికి చెందిన వాడినని అనటం విడ్డూరంగా ఉందన్నారు. కులాలను, మతాలను రెచ్చగొట్టి ఓట్లు అడుక్కునే పరిస్థితి వైసీపీ అభ్యర్థి నానికి వచ్చిందని, ఓటమి భయంతో దిగజారి మాట్లాడుతున్న నానికి గుడివాడ ప్రజలు సరైన గుణపాఠం చెబుతారన్నారు. తనపై ఎంతో విశ్వాసంతో 25 వేలకు పైగా ప్రజలు తనను ఆశీర్వదించేందుకు తన నామినేషన్ కార్యక్రమానికి విచ్చేయడం తన తొలి విజయమని, వారందరికి ధన్యవాదాలని ఆయన తెలిపారు.



# అభివృద్ధి స్పష్టంగా కనబడుతుంది

## ఎమ్మెల్యే జగన్ మోహన్ రావు

నందిగామ, ఏప్రిల్ 23,మేజర్ న్యూస్: పట్టణ శివారు హనుమంతు పాలెం ఏరియాలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ప్రతి గడపకు తిరుగుతూ,ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పాల్గొన్నారు. వేల్పుల రవికుమార్ కు కండువా కప్పి వైసిపి లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న పాలనలోఎమ్మెల్యేగా నా ఐదేళ్ల పదవీకాలంలో నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేశా, ముఖ్యంగా గత నందిగామను - ప్రస్తుత నందిగామను పోల్చుకుంటే ఎంత అభివృద్ధి జరిగిందో స్పష్టంగా కనబడుతుంది.నందిగామకు రెవిన్యూ డివిజన్ సాధించాం.. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు, వంద పడకల ఆసుపత్రి మంజూరు, రూ.1.30 కోట్లతో



శివాలయం అభివృద్ధి పనులకు శంకుస్థాపన, కేంద్రీయ విద్యాలయం మంజూరు, నగర పంచాయతీ నుండి మున్సిపాలిటీగా అప్ గ్రేడేషన్, అనాసాగరం- డివిఆర్ కాలనీలలో వైయస్సార్ హెల్త్ క్లినిక్ లను ఏర్పాటు చేసాము.బాబు జగ్జీవన్ రామ్ భవనాన్ని అత్యాధునికంగా అభివృద్ధి చేశాం,నిరుపేదల సొంతింటి కల సాకారం చేసే విధంగా పట్టణ పరిధిలో 3 లే అవుట్లలో ఇల్లు లేని పేదలకు 2250 మందికి ఉచితంగా ఇళ్ల పట్టాలు



అందజేశాం.. నాడు -నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేశాం అన్నారు.నాకు ఓటేయండి మీకు మంచి చేస్తాను అని.. గత రాజకీయ పార్టీల నాయకుల మాదిరిగా కాకుండా నేను మీకు మంచి చేశాను, చేస్తూనే ఉంటాను.నేను మీకు మంచి చేశాను అని పూర్తిగా నమ్మితేనే నన్ను ఆశీర్వదించండి అని కోరుతున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి "ముమ్మనేని" ఆర్థిక సహాయం

చల్లపల్లి మేజర్ న్యూస్:మండల పరిధిలోని పాగోలు గ్రామానికి చెందిన మేకల నాగేషు ఈనెల 16న మృతిచెందగా చల్లపల్లి ఉపసర్పంచ్ ముమ్మనేని నాని రూ 5000 ఆర్థిక సహాయం అందించారు. పాగోలు గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రూ 4500 సేకరించి మొత్తం రూ. 9500/ నాని చేతుల



మీదుగా నాగేష్ కుమారుడు బాలసుబ్రమణ్యం కు అందజేశారు.లంకతోట కు చెందిన వీర్ల మధుసూదనరావు తన వంతుగా ఒక బియ్యం కట్ట అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మేక శ్రీనివాసరావు, మేక వెంకటేశ్వరరావు, మేక పెద్దబ్బాయి, వక్కలగడ్డ శివరామకృష్ణ, మిరియాల పట్టయ్య, కామరాజు గడ్డ వరప్రసాద్ లు పాల్గొన్నారు.

# మీరు వేసే ఓటే మీ భవిష్యత్తును నిర్ణయిస్తుంది

## తంగిరాల సౌమ్య

నందిగామ, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్: పట్టణంలో " మై ఫస్ట్ ఓట్ ఫర్ సౌమ్య అక్క" కార్యక్రమాన్ని చేపట్టారు.కాకాని నగర్ కార్యాలయంలో ఈ కార్యక్రమంలో "మై ఫస్ట్ ఓట్ ఫర్ సౌమ్య" పోస్టర్ ను పట్టణ తెదేపా కౌన్సిలర్లు తెదేపా నేతలతో కలిసి రిలీజ్ చేశారు.18 సంవత్సరాలు నిండి, మొదటిసారి ఓటు హక్కును వినియోగించుకోనున్న యువత ఓటు పట్ల అవగాహన చేపట్టారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికలు ఏపీ ప్రజలకు ఎంతో ముఖ్యమైనవని తంగిరాల సౌమ్య తెలిపారు. రాష్ట్రంలో ఒక సైకోతో పోరాడుతున్నామని, రాష్ట్ర భవిష్యత్తు కోసం అందరూ బాధ్యతాయుతంగా పోరాడాలని పిలుపునిచ్చారు. మొదటిసారి




ఓటు వినియోగించుకునే 18 సంవత్సరాల" యువత" కోసం కాలేజీలో టీడీపీ తరఫున అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకునే యువత బాధ్యతగా ఆలోచించి ఓటు వినియోగించుకోవాలని సూచించారు. మీరు వేసే ఓటే మీ భవిష్యత్తును నిర్ణయిస్తుందని నూతన ఓటర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హైస్కూలు విద్యార్ధులకు వేసవి శిక్షణా తరగతులు

## ఏప్రిల్ 25 నుండి జూన్ 10 వరకు 45 రోజుల పాటు శిక్షణ

మచిలీపట్నం, మేజర్న్యూస్ : 2024-25 విద్యా సం. నుండి రాష్ట్ర ప్రభుత్వ, జిల్లాపరిషత్, మున్సిపల్, గురుకుల పాఠశాలలో సైతం పదవ తరగతి వరకు పూర్తిగా జదీూజు సిలబస్ బోధించనున్న నేపథ్యంలో...... బోధనలో అత్యంత అనుభవం గల అధ్యాపకులు, ఉపాధ్యాయులచే "సమ్మర్ స్పెషల్ ఫౌండేషన్ కోర్స్ ఫర్ హైస్కూల్ స్టూడెంట్స్"-వేసవి శిక్షణా తరగతులను మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యములో మచిలీపట్నం, పెడన లో వేసవి సెలవలలో నిర్వహించడమైన దాని మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ ప్రతినిధులు తెలిపారు. రాబోయే రోజులలో ప్రభుత్వ విధ్యా సంస్థ లలో కూడా ఐఐటి/నీట్ సాధనే లక్ష్యంగా ఈ సమ్మర్ స్పెషల్ ఫౌండేషన్ కోర్స్ ఫర్ హైస్కూల్ స్టూడెంట్స్-వేసవి శిక్షణా తరగతులను నిర్వహించడం జరుగుతుందన్నారు. 8,9,10 వ తరగతి 2024-25 విద్యా సం. లో తెలుగు ఇంగ్లీష్ మీడియం లలో చదివే వారు ఈ శిక్షణా తరగతులు కు హాజరు కావచ్చు. ఏప్రిల్-25 తేది నుండి జూన్ 10 వ తేది వరకు 45 రోజుల పాటు నిర్వహించే ఈ వేసవి శిక్షణా తరగతులను ఉదయం 9గం.ల నుండి 11 గం.ల వరకు శివార్జున స్టడీ సెంటర్ ఫర్ సైన్సెస్, భట్ల జ్ఞాన కోటయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల



ఎదురుగా,రాధా కృష్ణ భవన్, పెడన లో సాయంత్రం 4గం.ల నుండి 6 గం. ల మధ్య మచిలీపట్నం కృష్ణాజిల్లా కేంద్ర గ్రంధాలయం లో నిర్వహిస్తామన్నారు. సమ్మర్ స్పెషల్ ఫౌండేషన్ కోర్స్ ఫర్ హైస్కూలు - స్టూడెంట్స్ వేసవి శిక్షణా తరగతులు లో భాగముగా గణితం (మ్యాథ్స్),భౌతిక,రసాయన శాస్త్రములు (ఫిజికల్ సైన్సెస్), సామాన్య శాస్త్రం,జనరల్ సైన్స్),సామాన్య జ్ఞానం(జి.కే) ఇంగ్లీష్ గ్రామర్,తెలుగు గ్రామర్ (వ్యాకరణం),హిందీ గ్రామర్ నేర్పబడును. వేసవి శిక్షణా తరగతుల అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు కూడా అందచేస్తామన్నారు. మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ జిల్లా డైరక్టర్ ముదిగొండ శాస్త్రీ మార్గదర్శకత్వంలో నిర్వహించే ఈ శిక్షణా కార్యక్రమములో బోధనలో అత్యంత అనుభవముగల అధ్యాపకుల, ఉపాధ్యాయుల భాగస్వామ్యం ఉంటుంది అని తెలిపారు. సమ్మర్ స్పెషల్ ఫౌండేషన్ కోర్స్ ఫర్ హైస్కూలు స్టూడెంట్స్ - వేసవి శిక్షణా తరగతులు కు హాజరు కావాలనుకునే 8,9,10 తరగతుల విద్యార్ధినీ, విద్యార్ధులు ముందుగా తమ పేర్లను నమోదు చేసుకోగలరు అని తెలిపారు.

# ఎన్నికల నిబంధనలకు వైసీపీ తూట్లు

## -సిద్ధం ఫ్లెక్సీ ఏర్పాటు

## -అధికారుల తొలగింపు

చల్లపల్లి, మేజర్ న్యూస్ ఏప్రిల్ 23 : ఎన్నికల నిబంధనలకు వైసీపీ తూట్లు పొడుస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా హోర్డింగులకు వైసీపీ సిద్ధం ఫ్లెక్సీలు కట్టడం అధికారులకు తలనొప్పిగా మారింది. చల్లపల్లి బస్టాండ్ సెంటర్లోని పబ్లిసిటీ హోర్డింగ్కు వైసీపీ సిద్ధం బ్యానర్ను ఏర్పాటుచేశారు. విషయం తెలుసుకున్న పంచాయతీ కార్యదర్శి పివి. మాధవేంద్రరావు సిబ్బంది చేత బ్యానర్ను తొలగింపచేశారు. గతంలోనూ ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ప్రధాన సెంటర్లో రాత్రికి రాత్రే హోర్డింగ్కు సిద్ధం బ్యానర్ను ఏర్పాటుచేయగా అధికారులు తొలగించిన విషయం తెలిసిందే. భారీ హోర్డింగులకు ఏర్పాటుచేసిన పెద్ద బ్యానర్లు తొలగించటం సిబ్బందికి కష్టతరంగా మారింది.





# ఓటు ప్రాధాన్యత పై ముస్లింల ఆత్మీయ మిలాఖత్

నందిగామ, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్: మండలంలోని మాగల్లు గ్రామంలోని కేకే ఆశ్రమ ఆవరణలో ఓటు యొక్క ప్రాధాన్యతపై ముస్లింల ఆత్మీయ మిలాఖత్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ కొమ్మి నేని రవిశంకర్, మైనార్టీ నాయకులు షేక్ కరిముల్లా, డాక్టర్ హసీనా బేగం, దేవినేని రామారావు, నాదెండ్ల నాని, మేడ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ ఓటు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని, రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కు ఓటుని, మంచిగా పరిపాలించే నాయకులను మనమే ఎన్నుకోవాలని, ఎన్నికలలో తమ ఓటు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ధైర్యంగా మీ నాయకుడిని ఎన్నుకోవాలని తెలిపారు.






### జగన్ తన స్వప్రయోజనాల కోసం

# బడుగు బలహీన వర్గాల ప్రజల భవిష్యత్తు తాకట్టు పెట్టాడు

**-టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్**
**-54,55వ డివిజన్ ఆత్మీయ సమావేశం**
**-పశ్చిమ నియోజకవర్గంలో వైసిపికి షాక్**
**-టిడిపిలో చేరిన కర్రిబాబు అండ్ శంకర్ ఫ్రెండ్ సర్కిల్**

విజయవాడ:నా ఎస్సీ, నా ఎస్టీ, నా మైనార్టీ బిడ్డలంటూ ఆ సామాజిక వర్గాలకే జగన్ తీవ్ర అన్యాయం చేశాడు. చంద్రబాబు పాలనలో ఏనాడు బడుగు బలహీన వర్గాలపై దాడులు జరగలేదు. కేవలం తన స్వప్రయోజనాల కోసం దళిత,మైనార్టీ భవిష్యత్తును తాకట్టు పెట్టాడని బిజెపి, జనసేన బలపరిచిన టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ అన్నారు. పశ్చిమ నియోజకవర్గం వించిపేట లో 54వ, 55వ డివిజన్ ఆత్మీయ సమావేశం జరిగింది. ముందుగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్బంగా ఈ రెండు డివిజన్స్ కి చెందిన వైసిపి అభిమానులు కర్రిబాబు అండ్ శంకర్ ఫ్రెండ్ సర్కిల్ భారీ సంఖ్యలో కేశినేని



శివనాథ్ సమక్షంలో టిడిపి చేరారు. వీరందరికీ శివనాథ్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్బంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ప్రజల్లో మార్పు మొదలైంది..అందరూ రాష్ట్రంలో ఎన్డీయే గవర్నమెంట్ రావాలనుకుంటున్నారు. అందుకే టిడిపిలోకి చేరికల జోరు పెరిగిందన్నారు. తనకి విజయవాడ నగరంలోనే అతి ప్రాచీనమైన నైజంగేట్ దగ్గర ఘన స్వాగతం ఏర్పాటు చేసిన తిరుమల్లేష్ ను శివనాథ్ అభినందించారు. చంద్రబాబు నాయుడు మహిళ పక్షపాతి అని తెలిపారు.



కార్పొరేషన్స్ నిర్వీర్యం చేశాడని, సబ్ ప్లాన్ నిధుల్ని పక్కదారి పట్టించాడని మండిపడ్డారు. పార్టీలోకి చేరిన యువకులు ఎన్డీయే అభ్యర్థలు గెలుపుకు కృషి చేయాలని సూచించారు. బిజెపి పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి సుజనా చౌదరికి కమలం గుర్తు పై, ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకి సైకిల్ గుర్తు



పై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో 54వ డివిజన్ పార్టీ(ప్రెసిడెంట్ సలీం, ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ తాజుద్దీన్, 55వ డివిజన్ ప్రెసిడెంట్ జహీద్, రాష్ట్ర మైనార్టీసెల్ ప్రధాన కార్యదర్శి ఫతావుల్లా, రాష్ట్ర తెలుగు మహిళ సంఘం ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా, తెలుగుదేశం నాయకులు ఎమ్.ఎస్.బేగ్,కేశినేని శ్రీదేవి, రమణ, ,





ఎన్టీఆర్ జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు సొలంకి రాజుతో పాటు టిడిపి, బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# వ్యాపారస్తుల మద్దతు ఎన్డీయే కూటమికే...

**.-వ్యాపార వర్గానికి అండగా వుంటాం**
**-టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్**
**-షాప్ టూ షాప్ తిరిగిన కేశినేని శివనాథ్**
**-కేశినేని శివనాథ్ కి ఘనస్వాగతం పలికిన వ్యాపారస్తులు**

విజయవాడ : జగన్ పాలనలో వ్యాపారస్తులు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. అమరావతి రాజధాని నిర్మాణం అడ్డుకోవటంతో విజయవాడలో వ్యాపారాలు బాగా దెబ్బతిన్నాయి. దీంతో చాలా మంది వ్యాపారాలు చేసుకోలేని పరిస్థితి ఏర్పడింది..వారందరికి ఎన్డీయే కూటమి అధికారంలోకి రాగానే చంద్రబాబు నాయుడు అండగా నిలుస్తారని బిజెపి, జనసేన బలపరిచిన టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ అన్నారు. పశ్చిమ నియోజకవర్గం పంజా సెంటర్ వద్ద నున్న కృష్ణవేణి హెూల్ సెల్ క్లాత్ మార్కెట్ కాంప్లెక్స్ లో మంగళవారం కేశినేని శివనాథ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

రాష్ట్ర వాణిజ్య విభాగ అధ్యక్షుడు డూండీ రాకేష్ ఆధ్వర్యంలో కృష్ణవేణి క్లాత్ మార్కెట్ కాంప్లెక్స్ లో షాప్ టూ షాప్ తిరిగి ఎన్డీయే అభ్యర్థుల్ని గెలిపించాలని, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరికి కమలం గుర్తు పై, ఎంపి అభ్యర్థి గా తనకి సైకిల్ గుర్తు పై ఓటు వేయాలని కోరారు. అలాగే క్లాత్ మార్కెట్ లోని గుమాస్తాలతో, హమాలీలతో, ముఠాకార్మికులతో , టీ కొట్టు యాజమానులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. కొండ ప్రాంతంలో నివసించే వారికి చంద్రబాబు ముఖ్యమంత్రిగా అధికారంలోకి రాగానే పట్టాలు సమస్య షరిష్కరిస్తారని, ఇళు లేని పేద వారికి ఇళ్లు కూడా అందజేస్తారని తెలియజేశారు.



కేశినేని శివనాథ్ కి కృష్ణవేణి మార్కెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బచ్చు ప్రసాద్ ఘనస్వాగతం పలకగా, అనంతరం కేశినేని శివనాథ్ కృష్ణవేణి హెూల్ సెల్ క్లాత్ మార్కెట్ వ్యవస్థాపకులు బచ్చు వెంకట నరసింహారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ వ్యాపారస్తులు బాగుంటేనే రాష్ట్రం సంతోషంగా వుంటుంది. మనీ సర్క్యూలేషన్ అవుతుంది. మీరు ట్యాక్స్ కట్టడం వల్ల ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని తెలిపారు. అయితే ప్రస్తుతం ఈ పరిస్థితి రాష్ట్రంలో లేదన్నారు. వ్యాపారస్తులకి వ్యాపారం లేక చాలా నష్టపోయారన్నారు. దీనికి కారణం జగన్ అమరావతి రాజధాని నిర్మాణం ను అడ్డుకోవటం ఒక కారణం అయితే, రాష్ట్రానికి ఏ కంపెనీలు, పరిశ్రమలు రాకుండా అడ్డుకోవటం అన్నారు. అమరావతి నిర్మాణం కొనసాగించి వుంటే వ్యాపారస్తుల వ్యాపారం చాలా బాగుండేదని..మీ సామాజిక వర్గం అని ఓ నాయకుడ్ని గెలిపిస్తే మిమ్మల్ని దోచుకుతిన్నాడని విమర్శించారు. మహాత్మ గాంధీ, పొట్టి శ్రీరాములు వంటి పోరాటయోధులు పుట్టిన సామాజిక వర్గానికి చెందిన మీరు రాష్ట్ర భవిష్యత్తు కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. మీ దగ్గర వుండే గుమాస్తాలకు, ఉద్యోగులకుమీరు వారికి రాష్ట్రానికి చంద్రబాబు, దేశానికి మోదీ ఎందుకు అవసరమో అవగాహన పెంచాలని కోరారు. వ్యాపార వర్గాలకు ఏ సమస్య ఏ సమయంలో వచ్చినా తను తోడుగా, అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. ఈ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న సుజనా చౌదరికి ప్రధాన మంత్రి మోదీ తో మంచి సత్సంబంధాలు వున్నాయి. ఆయన ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తాడని తెలిపారు. కాబట్టి ఎన్డీయే అభ్యర్థుల్ని గెలిపించాలని కోరారు.

ఈ ఎన్నికల ప్రచారంలో టి.ఎన్.టి.యూ.సి రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామరాజు, ఎన్టీఆర్ జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు సొలంకి రాజు, తెలుగుదేశం నాయకులు ఎమ్.ఎస్, బేగ్, 54వ డివిజన్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ సలీమ్, ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ తాజుద్దీన్, కృష్ణవేణి క్లాత్ మార్కెట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ వాచిచర్ల బాలప్రసాద్, ఆర్యవైశ్య సంఘ నాయకులు వి.వి.కె.నరసింహారావు, మాజీ కార్పొరేటర్ నూకల నాగేశ్వరరావు, కొణిజేటి రమేష్, వక్కలగడ్డ భాస్కరరావు, పట్నాల హరిబాబు, నందకిషోర్ లోయ, సముద్రాల ప్రసాద్‌లతో పాటు బిజెపి,జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభిమానం నెత్తికెక్కి.. బాటసారి తలకు బొక్కెట్టింది

గుడివాడ, మేజర్ న్యూస్: అభిమానం నెత్తికెక్కి.. బాటసారి తలకు బొక్కపెట్టిన సంఘటన గుడివాడలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. పెదపారుపూడికి చెందిన ఒక వ్యక్తి సాయంత్రం పాత మున్సిపల్ కార్యాలయం మీదుగా నడుచుకుంటూ వస్తున్నాడు. అదేసమయంలో పార్టీ జెండాలు కట్టుకుని పూటుగా మద్యం సేవించిన యువకులు బైక్ పై వస్తున్నారు. వీరు కట్టుకున్న పార్టీ



జెండాకు ఉన్న కర్ర బాటసారి తలకు బలంగా తగిలి తలపగిలి కిందపడ్డాడు. అటుగా వెళ్తున్న వారు బాధితుణ్ణి పైకీలేపే క్రమంలో ఆ పోకిరి యువకులు ఉడాయించారు.

## అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు

నందిగామ, ఏప్రిల్ 23, మేజర్ న్యూస్:ఏసిపి రవికిరణ్ ఆదేశానుసారం నందిగామ రూరల్ సీఐ చంద్రశేఖర్ మరియు ఎస్సై మహా లక్ష్మణుడు తమ సిబ్బందితో వీరులపాడు మండలం వీ అన్నవరం గ్రామ శివారు లో మధిర మండలం చిలుకూరు గ్రామం వైపు వెళ్ళు ఏపీ 16 టి వై 31 0 1 అను నెంబర్ గల అప్పి ఆటో ను చేదించి పరిశీలించగా ఇద్దరు వ్యక్తులు 80 అక్రమ మద్యం బాక్సులలో 75 ఓల్డ్ అడ్మిరల్ ఐదు బాక్సులు మ్యాన్షన్ హౌస్ కంపెనీకి చెందినవిగా మొత్తం 3840 మద్యం సీసాలు గా గుర్తించి వాటివిలువ5,08,800 రూపాయలు అని తెలిపారు. ఈ కేసులో జానపాటి శ్రీరాములు తండ్రి నరసింహారావు మరియు అనంత మాధవ తండ్రి వెంకటేశ్వర్లు ఈ ఇద్దరు చిలుకూరు గ్రామం మధిర మండలం ఖమ్మం జిల్లా తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన వారు గా గుర్తించి అరెస్టు చేశారు లగడపాటి శ్రీను ఎస్ఎల్పి వైన్ షాప్ ఓనర్ పరమేశ్వరరావు లు పరారీలో ఉన్నారు వీరి కోసం ప్రత్యేక టీములు గాలిస్తున్నాయి. పాల్గొనిన కానిస్టేబుల్స్ షేక్ .సుల్తాన్ వేముల నాగేశ్వరరావు, ఆర్ రాకేష్ ,ఎస్ శ్రీనివాస్ నాయక్, వి నరసింహారావు, డానియల్ పాల్గొన్నారు.

